జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు

9493175631, 9908327950
7989694528, 9440231967





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

## నిజామాబాద్

మంగళవారం, 25, జూన్ 2024 | 4 పేజీలు


### చిన్నవాల్గోట్ బైపాస్ రోడ్డుకు

## నిధులు మంజూరు చేయండి



2లో..




దోమ కాటుకు గురి కావద్దు

డెంగ్యూ, మలేరియా,

చికెన్ గున్యా వ్యాధులకు గురికావద్దు

వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

వైద్యాధికారులను సంప్రదించాలి



### సీజనల్ వ్యాధుల బారిన పడకుండా

## జాగ్రత్త వహించాలి

రెంజల్, (ప్రజాజ్యోతి) : వర్షం కాలం అంటేనే సీజనల్ వ్యాధులు, ఇన్ఫెక్షన్లు లాంటి వ్యాధులతో అనారోగ్యానికి పరిచయమవుతాయి. వాతావరణం లో తేమను పెంచడంతో, దోమలు పుట్టి అభివృద్ధి చెందుతూ, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా లాంటి వ్యాధులను ప్రభావితం చేస్తాయి. రెంజల్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో 8 సబ్ సెంటర్లు కొనసాగుతున్నాయి.

2లో..



3లో..

## పేదలు సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

### సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ డిమాండ్

సిరికొండ, జూన్ 24 (ప్రజా జ్యోతి): తూంపల్లి,సిరికొండ, గడ్కోల్, మైలారం గ్రామాల్లోని పేదలు సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం సిరికొండ మండల కేంద్రంలో తూంపల్లి, గడ్కోల్, సిరికొండ గ్రామాల్లో సాగులో ఉన్న పేదలకు పట్టాలివ్వాలి అని డిమాండ్ చేస్తూ సిరికొండలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎఫ్ఆర్వో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. పేదలు మండలంలోని అనేక గ్రామాల్లో సాగుచేస్తూ జీవనం పొందుతున్నారు. గత 50 ఏళ్లుగా నిరుపేదలు ఉపాధి కరువై అన్నామో రామచంద్ర అనాల్సిన దుస్థితిలో భూములు సాగుచేస్తుంటే, పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించడం లేదు అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన పట్టాలు మాత్రం ఇవ్వడం లేదు అన్నారు. ఎన్నికల్లో పేదల సంక్షేమంపై హామీలు ఇచ్చిన నేతలు తరవాత పేదలను విస్మరిస్తున్నారని అన్నారు.

# సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త వహించాలి

**మొదటి పేజీ తరువాయి**




సీజనల్ వ్యాధులు ప్రభావితం కాకుండా ముందస్తు చర్యలను తీసుకోవడం జరుగుతుందని వైద్య అధికారులు తెలిపారు. సీజనల్ వ్యాధులలో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వ్యాధులతో ప్రజలు భయాందోళనకు గురవుతారు. దోమల వల్ల చికున్ గున్యా వస్తుంది. ఇది కీళ్లలో తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. ఇది ఎల్లో ఫీవర్ దోమల ద్వారా మాత్రమే వ్యాపిస్తుంది. అలాగే టైఫాయిడ్. ఇది వర్షాకాలంలో వచ్చే సాధారణ వ్యాధి. ఇది నీటి వల్ల లేదా కలుషితమైన, అపరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల వస్తుంది. ఇది సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది. ఇందులో జుట్టు రాలడం, బరువు తగ్గడం, కండరాల బలహీనత వంటివి ఉండవచ్చు. శరీరంలో అధిక జ్వరం, తలనొప్పి, ఇన్ఫెక్షన్ ఉంటాయి.

దోమల వల్ల మలేరియా వ్యాపిస్తుంది. ఇది ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది. వర్షాల సమయంలో ఈ దోమలు పుట్టే ప్రదేశాల్లో నీరు నిండుతుంది. ఈ నీటిలో పుట్టిన దోమ కాటుతో జ్వరం వచ్చి దేహం అంతా వణికిపోతుంటుంది. కండరాల బలహీనత కూడా కనబడుతుంది. కలరా వ్యాధి. ఇది వర్షాకాలంలో భోజనం చేసేటప్పుడు, తాగేటప్పుడు కలుషిత పదార్థాలను తినడం ద్వారా వ్యాపిస్తుంది. దీని బ్యాక్టీరియా మురికి నీటిలో వృద్ధి చెందుతుంది. కడుపు నొప్పి, తరచుగా వాంతులు, విరేచనాలు నీరు కోల్పోవడం జరుగుతుంది.

**మలేరియా....** మలేరియా వ్యాధి వివిధ రకాల దోమల ద్వారా వ్యాపించడంతో రోగులలో చలి, జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పిలతో బాధపడుతూ ఉంటారు. ఇంటి చుట్టూ పరిసరాల ప్రాంతాలలో మురికి గుంట నీటిలో దోమ వృద్ధి చెందుతూ మలేరియా వ్యాధికి ప్రభావితం చేస్తుందన్నారు.

**డెంగ్యూ వ్యాధి ....** వర్షాకాలంలో అత్యంత సాధారణంగా వ్యాప్తించేది డెంగ్యూ వ్యాధి. తీవ్రమైన వైరల్ ఇన్ఫెక్షన్ కలిగి, తేలిక పాటుతో ప్రారంభమై, తీవ్రంగా మారుతుంది. చలి, జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, ఒంటిపై దద్దుర్లు, చెరువుల నొప్పులతో వ్యాధి ప్రభావితం అవుతుంది. దోమల కాటు ద్వారానే తీవ్రతమై ప్రాణాలు కోల్పోయే విధంగా డెంగ్యూ వ్యాధిని ప్రభావితం చేస్తుంది. డెంగ్యూ వ్యాధి సోకిన వ్యక్తిలో ప్లేట్ లైట్స్ పడిపోవడంతో రోగి పరిస్థితి విషమంగా మారుతుంది.

**అప్రమత్తత తప్పనిసరి : వైద్యాధికారి వినయ్ కుమార్**

వర్షాకాలం కారణంగా ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ఉండేందుకై అప్రమత్తంగా ఉండాలన్నారు. తగు జాగ్రత్తలను తీసుకుంటే రోగాల బారిన పడకుండా ఉండాలన్నారు. జ్వరం, జలుబు, దగ్గు, విరోచనాలు ఉన్నట్లయితే వెంటనే వైద్యాధికారులను సంప్రదించి, చికిత్సలను తీసుకోవాలన్నారు. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా వివరించవద్దన్నారు.

# చిన్నవాల్గోట్ బైపాస్ రోడ్డుకు నిధులు మంజూరు చేయండి

**సిరికొండ,జూన్ 24 (ప్రజా జ్యోతి):**



చిన్న వాల్గోట్ నుండి సిరికొండ కు వెళ్లే బైపాస్ రోడ్డు గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన పట్టించుకున్న పాపాన పోలేదని, మీరైనా ఈ బైపాస్ రోడ్డుకు నిధులు మంజూరు చేయించాలని, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ని చిన్న వాల్గోట్ గ్రామ యువకులు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా బైపాస్ రోడ్డు పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని, గతంలో ఎమ్మెల్యేగా తొమ్మిది సంవత్సరాల కాలం పదవి బాధ్యతలు చేపట్టిన బాజిరెడ్డి గోవర్ధన్ తన స్వార్థం కోసం ప్రజల జీవితాలతో ఆడుకున్నాడని, ఒక్క అభివృద్ధి పని కూడా గ్రామాలలో జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ప్యాట్ల నవీన్, రొండ్ల భూమారెడ్డి, ఉప్పల్వాయి బాబు ప్రసాద్, బాడాల ప్రేమ్ కుమార్, రొండ్ల తన్వేష్ రెడ్డి, బాడాల జనార్ధన్ యువకులు పాల్గొన్నారు.

# నడుస్తున్న రైళ్ళను రద్దు చేయడం సరికాదు

**బోధన్,జూన్ 24(ప్రజా జ్యోతి) :**

నడుస్తున్న రైళ్ళను రైల్వే శాఖ అధికారులు రద్దు చేయడం సరికాదని విద్యార్థి సంఘాల జే ఏ సి నాయకులు డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా బోధన్ విద్యార్థి జేఏసీ నాయకులు శివకుమార్ మాట్లాడుతూ బోధన్ – మహబూబ్ నగర్ ప్యాసింజర్ రైలు బ్లాక్ సెక్షన్ పేరుతో గత 3నెలల కాలం నుండి రైలు రద్దు చేస్తున్నదని రైల్వే శాఖ అధికారులు అన్నారని తెలిపారు.నిన్న హైద్రాబాద్ డివిజన్ రైల్వే శాఖ ఇచ్చిన ప్రకటన లో రైల్వే రద్దు పొడిగిస్తూ ఆగస్టు నెల నుంచి ప్రారంభించే అవకాశం ఉందని తెలిపింది.గత ఎన్నికల ముందు బోధన్ ను సందర్శించిన బీజేపి నాయకులు రైల్వే సమస్యలు పరిష్కరిస్తామని గొప్పలు చెప్పి 3నెలలు గడిస్తున్నప్పటికి నేటికి రైళ్లు పునరుద్ధరణకు నోచుకోలేదన్నారు.బోధన్ – మహబూబ్ నగర్ ప్యాసింజర్,బోధన్ – కరీంనగర్ డెమో రైలు రద్దు అయ్యి 3నెలలు గడుస్తున్నా రాజకీయ నాయకులు నోరు మెదపక పోవడం పట్ల ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.ప్రజా సౌకర్యాల పై ప్రజా రవాణా క్షీణిస్తున్న బోధన్ కు రైళ్లు లేక పోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారని అన్నారు.పేద,మధ్య తరగతి ప్రజలుకు రైళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేదన వ్యక్తం చేశారు.బోధన్ నుండి మీర్జాపల్లి ప్యాసింజర్ రైలు రద్దు అయ్యి మూడు సంవత్సరాలు గడుస్తున్న రోజుకో సాకుతో ఉన్న రైళ్లను రద్దు చేస్తున్నారు రైల్వే శాఖ కొత్త రైళ్లు తేకపోగా ఉన్నా ఉన్న రైళ్లు కూడా రద్దు చేయడం రోజుకో సాకుతో రైల్వే స్టేషన్లు రద్దు చేయడం జరుగుతుందన్నారు. రైల్వే బ్లాకింగ్ ద్వారా రైళ్లు రద్దైతే ప్రత్యామ్నాయంగా నిజామాబాద్ – కాచిగూడ నడుస్తున్నటువంటి నిజామాబాద్ –కాచిగూడ డేమో ట్రైన్ బోధన నుంచి ప్రారంభించాలని డిమాండ్ చేశారు.రాయలసీమ ఎక్స్ప్రెస్ కు బోధన్ నుండి టికెట్లు ఇచ్చి ప్రారంభించాలని కోరారు. ఇప్పటికీ అయిన హైద్రాబాద్ డివిజన్ రైల్వే అధికారులు స్పందించి బోధన్ కు రైళ్లు ప్రారంభించాలని కోరారు. బోధన్ రైల్వే సమస్యలు పరిష్కరించకపోతే రైల్వే సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని విద్యార్థి జేఏసీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు జునైద్ అహ్మద్ ఖలీల్,మోసిన్,రామచందర్ ,మనోహర్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# బ్రిడ్జిల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**సిరికొండ, జూన్ 24 (ప్రజా జ్యోతి):**



సిరికొండ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న లో లెవెల్ బ్రిడ్జి పనులను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నాణ్యత లోపంతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టవద్దని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని లేని పక్షంలో సదరు కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రానున్నది వర్షాకాలమని వర్షాలు అధికంగా కురిస్తే వాగులు వంకలు పొంగిపొర్లుతాయని పనులకు ఆటంకం ఎదురవుతుందని అందుకే త్వరితగతిన పూర్తి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాకారం రవి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెలుమ భాస్కర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షులు నరేష్, ఎర్రన్న, రొండ్ల గోవర్ధన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే

**సిరికొండ, జూన్ 24 (ప్రజా జ్యోతి):**



మండలంలోని గడ్కోల్, కొండూరు, హుస్సేన్ నగర్, మైలారం, రావుట్ల, న్యావనంది, చిన్న వాల్గోట్ గ్రామాలలో ఇటీవల అనారోగ్యం తదితర సమస్యలతో మరణించిన వారి కుటుంబాలను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సోమవారం పరామర్శించారు. కొండూరు గ్రామంలో సిరికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చెల్లెమ్ గంగాధర్ సోదరీమణి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి గంగాధర్ కి మనోధర్యాన్ని అందించారు. తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎలాంటి ఇబ్బందికి గురి కావద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సల్ల రాజారెడ్డి, అన్నం దశరథ్ రెడ్డి, దువ్వూరి లింగారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెలుమ భాస్కర్ రెడ్డి ,ఎర్రన్న, రొండ్ల గోవర్ధన్ రెడ్డి, రమేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం

**బోధన్,జూన్ 24(ప్రజా జ్యోతి) :**

బోధన్ మండలం పెంటకుర్దు గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పిసిసి డెలిగేట్ గంగా శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఆరు గ్యారంటీల పథకాల్లో భాగంగా ఏకకాలంలో ఆగస్టు నెల లోపు రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు సాలూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణపతి రెడ్డి,సాలూర కాంగ్రెస్ నాయకులు ఆల్లె రమేష్, మాజీ ఎంపీటీసీ చీల శంకర్,రైతులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పేదలు సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి




ప్రభుత్వాలు ఎన్ని మారిన పట్టాలు మాత్రం ఇవ్వడం లేదు అన్నారు. ఎన్నికల్లో పేదల సంక్షేమంపై హామీలు ఇచ్చిన నేతలు తరవాత పేదలను విస్మరిస్తున్నారని అన్నారు. మండలంలోని సిరికొండ, మైలారం, గడ్కల్, తూంపల్లి గ్రామాల్లో సాగుదారులు 50 సంవత్సరాల సాగు చేస్తుంటే అందులో లక్షలు ఖర్చుచేసిన భూముల్లో విత్తనాలు వేయకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుపడడం సబాబు కాదని ఆయన అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారమైన ఈ అడవి ప్రాంతాల్లో ఉన్నటువంటి మైలారం, తూంపల్లి, సిరికొండ, గడ్కోల్ గ్రామాల్లో ఉన్నటువంటి నిరుపేదలైన బీసీలు, ఎస్సీలు వారి కుటుంబాలు ఆ గ్రామాల్లోని తరతరాలుగా జీవిస్తున్నటువంటి స్థితి ఉన్నది, దాని ప్రకారమైన మూడు తరాల క్రైటీరియా తీసుకున్న కూడా వీళ్లు అర్హులు అవుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకొని పేదలకు పట్టాలు ఇవ్వాలని,వారికి రైతుబంధు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గడ్కోల్, మైలారం లాంటి గ్రామాల్లో ప్రభుత్వం ఇచ్చిన భూముల్ని డెవలప్మెంట్ చేయటానికి సిఎల్డీపీ లాంటి స్కీముల ద్వారా అభివృద్ధి చేసిన భూములు కూడా ఫారెస్ట్ అధికారులు సాగుకు అడ్డుపడడం సిగ్గుచేటు అన్నారు. సర్వేనెంబర్ 532లో కోర్టు అనుకూలంగా ఇచ్చిన తీర్పు కూడా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులకు, ప్రభుత్వ రెవెన్యూ అధికారులకు, ఏమాత్రం పట్టనట్టుగా చోద్యం చూస్తున్నారని అన్నారు. చట్టం అన్నా, రాజ్యాంగం అన్నా ఏమాత్రం గౌరవం లేదని, సిరికొండలో 532 సర్వేనెంబర్ పట్టాదారుల భూములను సాగుకు అడ్డుపడడం చూస్తుంటే అర్థమవుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే సాగులో ఉన్న పేదలకు పట్టాలు ఇచ్చి రైతుబంధు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్, సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, జి. సాయిరెడ్డి,బి. బాబన్న, మండల నాయకులు ఎం. లింబాద్రి, బి. కిశోర్, ఈ. రమేష్, ఎస్. కిషోర్, జె. బాల్ రెడ్డి, జె. ఎర్రన్న, సాయిలు, శ్రీకాంత్, శ్రీనివాస్, బాల్ రాజ్,పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఎండి.ఆనిస్,పిడియెస్యూ మండల నాయకులు ఏ. ఆశిష్, బి. సర్పంచ్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలను సందర్శించిన నర్సింగరావు

**కోరుట్ల జూన్ 24 (ప్రజాజ్యోతి)**

కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం సందర్శించారు. ఆసుపత్రి వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించి, సమస్యలు. వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరం మేరకు అదనపు వైద్య సిబ్బంది నియామకానికి ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఆసుపత్రి పూర్తి స్థాయిలో కానందున కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని కోరారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆసుపత్రికి కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వెటర్నరీ కళాశాలను సందర్శించి, కళాశాలలో వైద్య సిబ్బంది, మౌలిక వసతులను కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరాలు ఉంటే తనను సంప్రదిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరగా పరిష్కరిస్తానని నర్సింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ సునీత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, ఉపాధ్యక్షులు నయీమ్, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం, మ్యాకల నర్సయ్య, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గుండోజి శ్రీనివాస్, సీనియర్ నాయకులు శీలం వేణుగోపాల్, ఆడేపు మధు, ఏలేటి మహిపాల్ రెడ్డి, గడ్డం వెంకటేష్, పోతుగంటి శంకర్ గౌడ్, ముత్యాల గంగాధర్, జక్కుల ప్రసాద్, రియాజ్, బురుగు రామస్వామి గౌడ్, తునికి సాయి, గణేష్, గంగాదరి రమేష్, గంగాదరి సతీష్, గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ టీచర్లకు 3 రోజుల పాటు శిక్షణ తరగతులు

**బోధన్,జూన్ 24(ప్రజా జ్యోతి):**

బోధన్ పట్టణంలోని సీడీపీఓ కార్యాలయంలో నేటి నుండి అంగన్వాడీ టీచర్లకు 3 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సీడీపిఓ అధికారిని జానకి ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ బ్యాచ్ లో అన్ని సెక్టార్ల నుండి కొంత,కొంత మంది అంగన్వాడీ టీచర్లు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేష్ జాదవ్,జిల్లా అధికారిని రాధ లక్ష్మి, ఆసియా బేగం,సూపర్వైసర్లు పాల్గొనడం జరిగింది.



# కొలిక్కి రాని ఆమ్దాపూర్ శ్రీ నిధి రుణాలు

**బోధన్ జూన్ (ప్రజా జ్యోతి)**

బోధన్ మండలం లోని అందాపూర్ గ్రామంలో గ్రామ సంఘం 1 లో శ్రీనిది రుణాల వ్యవహారం ఓ కొలిక్కి రాలేదు. సోమవారం అడిట్ విభాగం జిల్లా అధికారి రామ్ దాస్ ఆధ్వర్యంలో మహిళా గ్రూపుల రుణాల పై విచారణ జరిపారు. గ్రామ వి ఏ ఓ తిరుమల అలియాస్ అరుణ శ్రీ నిధి రుణాల అవకతవకల పై ఈ నెల మొదటి వారంలో అధికారులు విచారణ జరిపారు. మహిళా సంఘాలకు సంబందించిన మూడు లక్షల ముప్పై వేల రూపాయలు దుర్వినియోగం అయినట్లు విచారణలో తేలింది. ఇట్టి అవకవకల్లో సీసీ పోశెట్టి హస్తం ఉన్నట్లు గ్రూపు సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మరో సారి విచారణ జరుపగా మూడు లక్షల ముప్పై వేల పై ఎటువంటి రికార్డులను వివఓ అందజేయలేదు. అంతే కాకుండ బ్యాంక్ లింకేజి ద్వార సీసీ పోశెట్టి వి ఓ ఏ అరుణ కు 3 లక్షల రుణం ఇప్పించి అట్టి డబ్బులు శ్రీ నిధి లోన్ల రకవరి లో కట్టినట్లు గ్రూపు సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ప్పటికి సంబంధిత ఏపిఎం,సీసీ లపై జిల్లా అధికారులు విచారణ చేపట్టడం లేదని గ్రామస్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో అధికారులు వి ఓ ఏ తీరు పై ఉన్నంతధికారులకు ఫిర్యాదు చేయడానికి ఏర్పాట్లు చేసారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని వినతి

**నిజామాబాద్ ప్రజా జ్యోతి జూన్ 24 :**

గత మూడేళ్లుగా పెండింగ్లో ఉన్నటువంటి డిగ్రీ కళాశాల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలంటూ ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రజావాణిలో పాల్గొన్న అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, గత సంవత్సరం కొన్ని నిధులు విడుదల చేసిన, కళాశాలలకు అందలేదని, కళాశాల నడపడానికి కష్టకాలంగా మారిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ వినతి పత్ర సమర్పణలో నిషిత రాజు, సంజీవరెడ్డి, శ్రీనివాసరాజు, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 24**

మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ మస్త ప్రభాకర్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ క్రాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు,సొసైటీ చైర్మన్లు,ఆయా శాఖల మండల, డివిజన్ స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

# ఇసుక డంపులను సీజ్ చేసిన తహసిల్దార్

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 24 :**

రెంజల్ మండలంలోని బోర్గం గ్రామ శివారులో భారీ ఎత్తున ఇసుక డంపులు నిలువ ఉన్నాయని సమాచారం మేరకు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తనిఖీ చేసి సీజ్ చేశారు. సోమవారం బోర్గం శివారులో సుమారు 1000 ట్రాక్టర్లకు పైగా ఇసుక డంపులను అక్రమార్కులు భారీ ఎత్తున చేపట్టడంతో వాటిని రెవెన్యూ మరియు పోలీస్ అధికారుల సమక్షంలో సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ సీజ్ నిర్వహణలో ఆర్ఐ రవికుమార్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

